# తపస్వి - క్రీడా / సినిమా

తెలుగు దినపత్రిక

— ( టీ మీడియా అనుబంధం )

2026 AUGUST 6 గురువారం


## యువ సంచలనం
## అభిషేక్ శర్మ కొత్త రికార్డు




టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఆసియా కప్‌లో అసాధారణ ప్రదర్శనతో అభిమానులను మంత్రముగ్ధులను చేస్తున్నాడు. దూకుడు బ్యాటింగ్‌కు పేరుగాంచిన ఈ యువకుడు, ప్రస్తుత ఆసియా కప్ 2025 (Asia Cup 2025) టీ20 టోర్నీలో రికార్డుల వేట మొదలెట్టాడు. వరుసగా తానే సృష్టించిన రికార్డులను అధిగమిస్తూ, ఈ సీజన్‌లో ఒక్క ఎడిషన్‌లోనే అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా నిలవడం ద్వారా తన ప్రతిభను మరోసారి చాటుకున్నాడు.

## పాకిస్థాన్ పేసర్ ఆమిర్‌కు ఇంగ్లాండ్ పౌరసత్వం- IPLలో ఆడడంపె ఏమన్నాడంటే?



: పాకిస్తాన్ మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్‌కు ఇంగ్లాండ్ దేశపు పౌరసత్వం లభించింది. అతడి బ్రిటీష్ పౌరసత్వానికి సంబంధించిన చట్టపరమైన లాంఛనాలన్నీ పూర్తయ్యాయి. ఇప్పుడు అతడు డొమెస్టిక్ ప్లేయర్‌గా ది హండ్రెడ్ లీగ్‌లో ట్రెంట్ రాకెట్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. దీంతో ఇండియన ప్రీమియర్ లీగ్‌లో ఆడేందుకు ఒక విధంగా ఆమిర్‌కు లైన్ క్లియర్ అయ్యింది. దీనిపై అతడు కూడా స్పందించాడు. మరి ఆమిర్ ఏమన్నాడంటే?

### సొంత దేశంలో ఓవర్సీస్ ప్లేయర్‌గా!

ఆమిర్‌కు తన భార్య నర్గీస్ ఆమిర్ ద్వారా బ్రిటీష్ పౌరసత్వం లభించింది. ఫలితంగా ది హండ్రెడ్ లీగ్‌లో ఓవర్సీస్ ప్లేయర్‌గా తన పేరును రిజిస్టర్ చేసుకున్న ఆమిర్ ఇప్పుడ లోకల్ ప్లేయర్‌గా ఆడుతున్నాడు. దీంతో తన సొంత దేశం పాకిస్తాన్ డొమెస్టిక్ టోర్నీ పాకిసాన్ సూపర్ లీగ్‌లో లోకల్ ప్లేయర్‌గా ఆడే అవకాశం కోల్పోయాడు. ఇకపై అతడు పీఎస్ఎల్‌లో ఓవర్సీస్ ఆటగాడిగా బరిలోకి దిగనున్నట్లు కానర్ఫ్ చేశాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో ఆడడంపైనా మాట్లాడాడు.

## వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్ డ్రా విడుదల



- ప్రపంచ బ్యాడ్మింటన్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న BWF వరల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్-2026 టోర్నీకి సంబంధించిన డ్రా విడుదలైంది.
- భారత స్టార్ షట్లర్ పీ.వి. సింధు మహిళల సింగిల్స్ విభాగంలో 9వ సీడ్‌క్య బరిలోకి దిగనున్నారు.
- పురుషుల డబుల్స్‌లో భారత అగ్ర జోడి సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి – చిరాగ్ శెట్టిలకు 5వ సీడ్ లభించింది.
- లక్ష్య సేన్ పురుషుల సింగిల్స్‌లో 14వ సీడ్, ధ్రువ్ కపిలా – తనిషా క్రాస్టో మిక్స్‌డబుల్స్‌లో 15వ సీడ్‌తో పోటీలోకి అడుగుపెట్టనున్నారు.
- ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ ఆగస్టు 17 నుంచి 23 వరకు న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరగనుంది.
- భారత జట్టు స్వదేశంలో సత్తా చాటాలని అభిమానులు ఆశిస్తున్నారు.

## బ్రెజిల్‌తో మ్యాచ్ నా కెరీర్‌లో అతిపెద్ద వేదిక – సందేశ్ జింగన్



- భారత ఫుట్‌బాల్ జట్టు కెప్టెన్ సందేశ్ జింగన్ అక్టోబర్‌లో ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం బ్రెజిల్‌తో జరగనున్న చారిత్రాత్మక స్నేహపూర్వక మ్యాచ్‌పై ఉత్సాహం వ్యక్తం చేశారు.
- ఈ మ్యాచ్‌ను తన ఫుట్‌బాల్ కెరీర్‌లో "అత్యంత పెద్ద వేదిక"గా అభివర్ణించిన జింగన్, ప్రపంచంలోనే అత్యుత్తమ జట్లలో ఒకటైన బ్రెజిల్‌తో తలపడే అవకాశం ప్రతి భారత ఆటగాడికి గర్వకారణమని పేర్కొన్నారు.
- ఈ పోరు భారత ఫుట్‌బాల్ అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
- అక్టోబర్‌లో జరగనున్న ఈ స్నేహపూర్వక మ్యాచ్‌పై అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది.

## సందీప్ కిశన్ కొత్త సినిమా అనౌన్స్‌మెంట్




లవ్ స్టోరీస్, యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్స్‌తో గుర్తింపు తెచ్చుకున్నారు యంగ్ హీరో సందీప్ కిశన్. అయితే ఈసారి ఆయన రూట్ మార్చారు. కెరీర్‌లో తొలిసారి ఫాంటసీ అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్ సినిమాలో కనిపించనున్నారు.

శంభాల మూవీతో డైరెక్టర్‌గా సత్తా చాటిన యుగంధర్ ముని కలయికలో సందీప్ చేయనున్న సినిమా నుంచి తాజాగా అప్‌డేట్ వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌కు 'కరికాల' అనే పేరు ఫిక్స్ చేస్తూ మేకర్స్ బుధవారం టైటిల్ పోస్టర్‌ను రివీల్ చేశారు.

## ప్రదీప్ రావత్ కోసమే 'గజిని'కి ఓకే చెప్పిన ఆమిర్ ఖాన్



- ప్రదీప్ రావత్ అనగానే తెలుగు ప్రేక్షకులకు ముందుగా గుర్తొచ్చే సినిమా సై. అలాగే గజిని డబుల్ యాక్షన్ ని కూడా ఎవరూ మర్చిపోలేరు. ఆ తర్వాత అతనిని విలనిజం పండించిన ఆయన మంగళవారం సాయంత్రం క్యాన్సర్‌తో పోరాడుతూ కన్నుమూశారు.
- దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించిన సూపర్ హిట్ చిత్రం గజినిని ఆమిర్ ఖాన్ హీరోగా హిందీలో రీమేక్ చేశారు. అక్కడ కూడా ఇది బ్లాక్‌బస్టర్ అయ్యింది.
- ప్రదీప్ రావత్ కారణంగా ఆమిర్ ఖాన్ గజిని సినిమా కోసం ఎలా ఒప్పించారో? అనే ఆసక్తికరమైన విషయాలు మీ కోసం!


T MEDIA
TELUGU DIGITAL

సంపాదకులు : శనగపాటి మురళీ కృష్ణ
Independent Journalist

Follow us:

www.tmedia.net.in
94935 59123

T MEDIA (Telugu Digital) – మీ విశ్వసనీయ డిజిటల్ న్యూస్ వేదిక